RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (క్రొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 16 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం 11 అక్టోబర్ 2024

# 'స్టేట్' మారాల్సిందే!

## ఏపీ, తెలంగాణ ఐఏఎస్, ఐపీఎస్, లకు డీవోపీటీ ఆదేశం

**ఏపీకి రానున్న ఐదుగురు ఐఏఎస్, ఇద్దరు ఐపీఎస్ లు**
**ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎస్ లు తెలంగాణకు**
**ఈనెల 16వ తేదీలోపు రిపోర్ట్ చేయాల్సిందే**





ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10: ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు ఐఏఎస్, ఐపీఎసలకు కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ (డీవోపీటీ) షాక్ ఇచ్చింది. రాష్ట్ర విభజన సమయంలో కేటాయించిన రాష్ట్రంలోనే పనిచేయాలని, పక్క రాష్ట్రంలో విధులు కుదరదని తేల్చి చెప్పింది. ఈనెల 16వ తేదీలోపు తమ సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం... ఏపీ కేడర్‌కు కేటాయించినప్పటికీ తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ.. ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్త్ ఏపీకి వచ్చేయనున్నారు. అలాగే... విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న ఐఏఎసలు కె.సృజన, సీహెచ్ హరికిరణ్, శివశంకర్ లోతేటి ఏపీ నుంచి వెళ్లిపోనున్నారు.
రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆలిండియా సర్వీసు అధికారులను ఇరురాష్ట్రాలకు కేటాయించారు. అయితే... ఏపీకేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు తెలంగాణలో, తెలంగాణ కేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు ఏపీలో కొనసాగుతూ వచ్చారు. 'క్యాట్' నుంచి స్టే తెచ్చుకున్నామన్న ఒకే ఒక్క కారణం చూపించి పదేళ్లకుపైగా పొరుగు రాష్ట్రాల్లో కొనసాగుతూ వస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ విషయంపై దృష్టి సారించలేదు. ఆ తర్వాత ముఖ్యమంత్రులుగా ఉన్న జగన్, కేసీఆర్ కూడా అలాగే వదిలేశారు. అయితే... క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ విషయంలో స్పష్టమైన తేడా వచ్చింది. ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆయన తెలంగాణలో విధులు నిర్వహించడానికి వీల్లేదని, వెంటనే రిలీవ్ కావాలని టీ-హైకోర్టు గత ఏడాది స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.%ఇతర అధికారులకు సంబంధించిన వినతులను మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం, అభ్యంతరాల పరిశీలన బాధ్యతను కేంద్రం విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌కు అప్పగించింది.

మిగతాది 2లో...

# ఏపీకి రూ 7,211 కోట్లు..

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం...

**ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం**
**ఏపీకి రూ.7,211 కోట్లు... తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదల**
**అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962 కోట్లు**



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ.89,086.50 కోట్లు కాకుండా... ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో రూ.7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ.3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ.31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ.11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ.13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ.10,737 కోట్లు, ఒడిశాకు రూ.8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.



# అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు...

**తుదిశ్వాస విడిచిన రతన్ టాటా యావత్ దేశం విచారానికి గురైన వైనం**
**ఎన్సీపీఏ నుంచి వర్లి శ్మశానవాటిక వరకు ఘనంగా అంతిమయాత్ర**

## రుషితుల్యుడు మన రతన్ టాటా



4 లో

# చీకటి తరవాత వెలుగు తప్పదు

**విలువులు, విశ్వసనీయతే శ్రీరామరక్ష**
**మోపిదేవికి ఏం అన్యాయం చేశానని వెళ్లాడు**
**రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్**



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10: కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైకాపా అధినేత జగన్ చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్దాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు.

మిగతాది 2లో...


# రతన్ టాటాకు క్యాబినెట్ నివాళి.!

**-రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.**



2లో

# పాఠశాలలకు క్రీడా సామగ్రి కిట్లు



**స్పోర్ట్స్ కిట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్**

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10: విద్యార్థి దశ నుంచి క్రీడల్లో ఆసక్తి పెంచే లక్ష్యంతో పిఠాపురం నియోజకవర్గాల్లోని పాఠశాలలకు క్రీడా సామగ్రి కిట్లు అందజేయాలని నిర్ణయించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తీసుకున్న చొరవతో త్వరలో పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లు అందనున్నాయి. పాఠశాలల్లో విద్యాబోధనతోపాటు క్రీడలకు ఉన్న సౌకర్యాలపై ఇటీవల పవన్‌కల్యాణ్ ఆరా తీశారు. ఇందులో భాగం గా నియోజకవర్గంలోని 32 ఉన్నత, ప్రా?థమికోన్నత పాఠశాలలు, ప్రా?థమిక పాఠశాలలుకు క్రీడాసామగ్రి కిట్లు సమకూర్చాలని నిర్ణ యించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి పాఠశాలకు రెండు స్పోర్ట్స్ కిట్లు అందించనున్నారు. ఒక్కొక్క కిట్‌కు రూ.25వేలు వ్యయం అవుతుందని అంచనా. ఇందు నిమిత్తం రూ.16 లక్షలు అవసరమవుతాయని గుర్తించారు. ఈ నిధులను సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి సమకూరుస్తామని జిల్లా కలెక్టరు షాన్‌మోహన్ డిప్యూటీ సీఎంకు తెలియజేశారు. పాఠశాలల కు అందించే కిట్లను మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురు వారం పవన్‌కల్యాణ్ పరిశీలించారు. ప్రతి కిట్‌లో ఉండే క్రీడల సామగ్రి, నాణ్యతను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.!

**-నిజాయితీగా విధులు నిర్వహించాలి. -రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-మంత్రిని కలిసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ యాకూబ్ భాష**


ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10:
రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన యాకూబ్ భాష మర్యాదపూర్వకంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసారు. గురువారం అమరావతిలోని మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసి అండ్ ఎండి యాకుబ్ భాష మంత్రికి పుష్ప గుచ్చాన్ని అందించి , మైనార్టీల సంక్షేమం కోసం భవిష్యత్తులో తీసుకునే చర్యలపై కార్యాచరణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మైనార్టీల సంక్షేమం పాతాళానికి చేరిందని అన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని తిరిగి గాడిలో పెట్టాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బృహత్తర ప్రణాళిక దిశగా వివిధ చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే గతంలో మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి మైనార్టీల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటినీ ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇప్పటికే చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకు అండగా నిలిచేందుకు, ఆర్థిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు, వ్యాపార పారిశ్రామిక రంగాలలో మైనార్టీలకు భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీసి యాకుబ్ భాషకు మంత్రి సూచించారు. నీతిగా, నిజాయితీగా, నిస్పక్షపాతంగా మైనార్టీల సంక్షేమానికి సేవలందించాలని యాకుబ్ భాషా తో మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.



# దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపం దుర్గాదేవి.

**-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.**

ఆంధ్ర ప్రగతికి నంద్యాల టౌన్ అక్టోబర్ 10:
నంద్యాల పట్టణంలోని నూనెపల్లి బ్రిడ్జి కింద దసరా శరన్నరాత్రోత్సవములు సందర్భంగా టిడిపి 29వ వార్డు ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 8వ రోజైన నిజ ఆశ్వయుజ శుద్ధ అష్టమి సందర్భంగా గురువారం నాడు నంద్యాల స్థానిక నూనెపల్లె లో కొలువుదీరిన జగన్మాత శ్రీ దుర్గాదేవిని దర్శించుకోవడం జరిగిందన్నారు అష్టమి నాడు దుర్గాదేవిగా భక్తులను సాక్షాత్కరిస్తుందన్నారు . అలాగే దుర్గముడనే రాక్షసుడిని సంహరించినందున దుర్గ అని పేరొచ్చిందని . దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా భక్తులు దుర్గాదేవిని



కొలుస్తారన్నారు . ఎరుపు రంగు చీరలో త్రిశూలం చేతపట్టి కోటి సూర్యప్రభలతో వెలుగొందే ఈ అమ్మవారిని ఎర్రటి పుష్పాలతో పూజిస్తే శత్రు బాధలు నశిస్తాయి అన్నారు . ఈ రోజు నూనెపల్లిలో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆ దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరు



సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంపంగి రామకృష్ణ , సంపంగి జయకృష్ణ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జేపీ , 19 వ వార్డు పోన్నాపురం కాలనీ ఇంచార్జ్ షేక్ మున్నా , వడ్డె జనార్ధన్ మాజీ కౌన్సిలర్ సుంకన్న జివిఎల్ నారాయణ నాగరత్నమ్మ , 15 వ వార్డు గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు 12 వ వార్డు ఇసుక చాంద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు.!

**-వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించి ముస్లిం సమాజము సంక్షేమం కొరకు వాటిని ఉపయోగిస్తాం.**

**-గత ప్రభుత్వ పాలకుల యేదేచ్ఛగా వక్ఫ్ భూములకు నకిలీ పట్టాలు తయారు చేసుకొని కబ్జాలు చేశారు**

**-వారి చెర నుండి వక్ఫ్ భూములను రక్షిస్తాం. -రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 10:
అన్యాక్రాంతమైన వందలాది ఎకరాల వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్, వక్ఫ్ అంటే అల్లాహ్ కు చెందిన ఆస్థి,ముస్లిం సమాజపు రాజులు, జామిందారులు నవాబులు సంపన్నులు తమ విలువైన ఆస్తులలో కొంత భాగాన్ని ముస్లిం ప్రజల సంక్షేమం కొరకు వాక్ఫ్ కొరకు దానం చేయడం జరిగింది. వక్ఫ్ చేసిన భూములను అమ్మడానికి కొనడానికి వీలులేదు కేవలం వీటి నుండి వచ్చే బాడుగలు మరియు కౌలు మాత్రమే తీసుకోని ముస్లిం సమాజం యొక్క సంక్షేమం కొరకు ఉపయోగించుకోవాలి. వక్ఫ్ భూములను ఎవరు అమ్మిన ఎవరు కొనిన ఇద్దరు నేరస్థులే వారికీ వాక్ఫ్ పరిరక్షణ చట్టం ప్రకారం శిక్షర్హులు. ఈ చట్టం అమలులో ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల రూపాయల విలువైన వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురయ్యాయి. వీటిని పరిరక్షించే బాధ్యతను గత ప్రభుత్వం గాలికివదిలేసింది. నంద్యాల జిల్లాలో వందల కోట్ల రూపాయల విలువైన వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురైయిన నివేదికలను



అధికారుల నుండి తెప్పించుకొని వాటిని పరిశీలించడానికి స్వయంగా రంగంలో దిగి రాష్ట్ర మంత్రి పరిశీలించారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజా సింగ్, వక్ఫ్ బోర్డు అధికారులతో కలిసి స్వయంగా మంత్రి రైతు నగర్,చాబోలు, వెంకటేశ్వరపురం నంద్యాల పట్టణం ఇలా వివిధ ప్రదేశాలకు వెళ్లి అక్కడ కబ్జాకు గురైన వక్ఫ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికక్కడే జిల్లా ఎస్పీ,ప్రభుత్వ మరియు వక్ఫ్ అధికారులు సమన్వయంతో పనిచేసి కబ్జా చేసిన వారు ఎంతటి ఉన్నత స్థానంలోనున్న ఎంత పలుకుబడి లోనున్న ఉపేక్షించకుండా వారి పై



కఠిన చర్యలు తీసుకోని కబ్జాకు గురైన భూములను పరిరక్షించాలని ఆదేశించారు.
అదే విధంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక నూతన కార్యాచరణ రూపొందించి రాష్ట్ర నలుమూలల వ్యాప్తంగా ప్రతి జిల్లా నందు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులను భూములను పరిరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులు, మున్సిపల్ మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చీకటి తరవాత వెలుగు తప్పదు

**(మొదటి పేజి తరువాయి)**

మోపిదేవి వెంకటరమణ విషయంలో ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. ఏరోజైనా మోపిదేవి వెంకటరమణకి మంచే చేశామని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చామని తెలిపారు. మండలిని రద్దు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఆయన పదవిపోకుండా అడిగిన వెంటనే రాజ్యసభకు పంపామన్నారు. ఒక మత్స్యకారుడికి తొలిసారిగా రాజ్యసభ ఇచ్చిన ఘనత వైసీపీదన్నారు. ఇప్పుడు గణెళిష్‌కు మీ మద్దతు చాలా అవసరం.. కష్టాలు కొత్తేమీ కాదు.. రాజకీయాల్లో కష్టాలు శాశ్వతం కాదు. మా నాన్న ముఖ్యమంత్రి.. అయినా కష్టాలు వచ్చాయి. పెద్దవాళ్లంతా ఏకమయ్యారు, తప్పుడు కేసులు పెట్టారు. 16 నెలలు జైల్లో పెట్టారు, వేధించారు. అయినా ప్రజలు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించలేదా? మంచివైపు దేవుడు తప్పకుండా ఉంటాడు అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# ‘స్టేట్’ మారాల్సిందే!

**(మొదటి పేజి తరువాయి)**

ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం, అధికారుల అభ్యర్థనలు తోసిపుచ్చుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో... ఐఏఎసలు ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ... ఐపీఎసలు అంజనీ కుమార్, అభిలాష బిస్త్ ఏపీకి రానున్నారు. ఇక... ఏపీలో పనిచేస్తున్న ఐఏఎసలు సృజన, సీహెచ్ హరికిరణ్, శివశంకర్ లోతేటి తెలంగాణకు వెళ్లనున్నారు. వీరంతా ఇప్పుడు తాము పని చేస్తున్న రాష్ట్రాల్లో రిలీవ్ అయ్యి... 16వ తేదీలోగా తమ సొంత కేడర్ రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డీవోపీటీ ఆదేశించింది. అదే సమయంలో తమను తెలంగాణకు కేటాయించాలన్న ఏపీ కేడర్ ఐఏఎసలు ఎస్ఎస్ రావత్, అనంతరాము విజ్ఞాపనను డీవోపీటీ తిరస్కరించింది.

# రతన్ టాటాకు క్యాబినెట్ నివాళి.!

**-రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.**



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10: దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఎపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా...ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మవిభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రతన్ టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి, మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

# రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాదు ను కలిసిన బాడీ బిల్డర్ హాజీ.!

**-పలు పతకాలను సాధించిన హాజీని అభినందించిన మంత్రి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 10:
నంద్యాలకు చెందిన హాజీ, 65 కేజి ల న్యాచురల్ బాడి బిల్డింగ్ విభాగంలో స్ట్రాంగ్ మాన్ 2024 నేపాల్ టైటిల్ ను గెలిచి బాంగారు పతకాన్ని ,పవర్ లిఫ్టింగ్ లో 65 కేజీల విభాగంలో మొత్తం 380 కేజీ లిఫ్ట్ చేసి బాంగారు పతకాన్ని, 65 కేజీల విభాగంలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. మన దేశం తరఫున దేశా విదేశాల్లో ప్రతిభా కనబరచిన హాజీ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని కలవగా వారి సహకారంతో గురువారం హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కల్పించడం జరిగిందన్నారు . మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు హాజీకి ప్రభుత్వం తరఫున నుండి ప్రోత్సాహం అందిస్తామని తెలిపి, అభినందించారు.



# ఉత్తమ సేవలకు పురస్కారం

## అందుకున్న స్ఫూర్తి మధు.

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల అక్టోబర్ 10:**
మానవసేవే మాధవసేవ అంటూ డోన్ పట్టణ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలు నుంచి దాతల సహకారంతో, సభ్యుల సమిష్టి కృషితో ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న స్ఫూర్తి సేవా సమితి సంస్థ సేవలను గుర్తించిన




హైదరాబాదు కి చెందిన అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ వారు స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధుని హైదరాబాద్ ఆహ్వానించి చిక్కడపల్లి లో గల త్యాగరాయ గానసభలో హైదరాబాద్ పుర ప్రముఖుల చేతుల మీదుగా దసరా పురస్కారం- 2024 అవార్డుని స్ఫూర్తి మధుకి అందించి, శాలువలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి మధు సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి సేవా కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు, సేవా కార్యక్రమాల్లో పాల్గొనే స్ఫూర్తి సభ్యులకు ఈ అవార్డుని అంకితం చేస్తూ, స్ఫూర్తి సభ్యులకు, దాతలకి, అవార్డుకి ఎంపిక చేసిన అవని వారధి ట్రస్ట్ సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు.

# ఏ వి ఆర్ ప్రసాద్ ను పరామర్శించిన భూమా జగత్.

ఆంధ్ర ప్రగతి
నంద్యాల టౌన్ అక్టోబర్ 10:
నంద్యాల పట్టణంకు చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కుటుంబ ముఖ్య అనుచరుడు ఏ వి ఆర్ ప్రసాద్ తండ్రి అన్నం సుబ్బయ్య గత 3 రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆరోజు అందుబాటులో లేనందున గురువారం నంద్యాల కు వెళ్లి



కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.

# సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సమాయత్తం కండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 10: జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్ని మండలాల తాసిల్దారులు, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు, కెసి కెనాల్ ఈఈ ప్రకాష్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాంరెడ్డి, ఎస్సార్ బీసీ ఎస్ఈ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16 నుండి జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రారంభమై నవంబర్ 24వ తేదీ వరకు వివిధ దశలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో స్థిరీకరించిన ఆయకట్టుదారుల ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని మండల తాసిల్దారులను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ ప్రాజెక్టు కింద 18 మండలాల్లో స్థిరీకరించిన 1,31,079 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, కేసీ కెనాల్ కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,592 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, ఎస్సార్ బీసీ కింద 9 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,925 ఎకరాలకు సంబంధించి 50 సాగునీటి వినియోగదారుల సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 43,200 ఎకరాలకు సంబంధించి 105 సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి స్థిరీకరించిన ఆయకట్టును బట్టి ప్రాదేశిక నియోజకవర్గాల వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈనెల 16 న షెడ్యూల్ వెలవడనున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రాజెక్టుల వారీగా సంఘాల ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో సాగునీటి సంఘం నుండి 6 నుండి 8 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందనీ, ఎన్నికైన సాగునీటి సంఘాల సభ్యులు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ను ఎన్నుకుంటారన్నారు. ఇందుకు సంబంధించి డిఆర్ఓ ఎ.పద్మజ, ఇరిగేషన్ ఎస్ఈ వరప్రసాద్ నోడల్ అధికారులుగా వ్యవహరించనున్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లుగా డోన్ ఆర్డిఓ మహేశ్వర్ రెడ్డి, ఏఈఈ విజయ్ కుమార్ ను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# సోమవారం 14వ తేదీ పిజిఆర్ఎస్ ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ రద్దు.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 10: ఈ నెల 14 తేదీ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు, మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ఉన్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఇళ్ల నిర్మాణాలు పూర్తి వేగవంతం చేయండి


**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 10: ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మాణాలో జిల్లా దిగువ స్థానంలో ఉందని ఏఈ, డిఈ లు ఉత్సాహంతో పనిచేసి ప్రగతి కనపర్చాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గృహ నిర్మాణాల ప్రగతి రోజురోజుకు తగ్గిపోతుందని రాష్ట్రంలో నంద్యాల జిల్లా 32 శాతమే ప్రగతి సాధించి దిగువ స్థానంలో ఉందని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోజురోజుకు పురోగతిని పెంచాలన్నారు. గత వారం 130 ఇళ్లు పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ 99 మాత్రమే చేయగలిగారన్నారు. మిగిలిన లక్ష్యంతో కలిపి ఈవారం కూడా 129 గృహాలు పూర్తి చేస్తామని చెప్తున్నారో సంబంధిత లక్ష్యంపైనే తాను సమీక్షిస్తానన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద పెండింగ్ లో ఉన్న 6,315 మంది లబ్ధిదారుల పునః పరిశీలనను ఈనెల 17వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి 90 రోజుల పని దినాలలో భాగంగా ఇంకా 10 లక్షల 4 వేల పని దినాలు పెండింగ్లో ఉన్నాయని ఏపీఓలు, ఏఈలు క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఇళ్ల నిర్మాణాలలో ఉపాధి పని దినాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలన్నీ ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ స్థాయికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్రం లోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నా!

**-1 వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్, అక్టోబర్ 10: తెలుగు రాష్ట్రాలు, దేశంలో ఉన్న దుర్గాదేవి భక్తులకు అందరికీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున ఆహ్వానం మేరకు బుధవారం రాత్రి హరిజన పేటలో దేవి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున నంద్యాల ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టమని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటారని రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. దుర్గమ్మను తలచుకున్నా, పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేది భక్తుల నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి , వార్డు టిడిపి నాయకులు గురు ప్రసాద్ , గుల్లి , దుర్గ, ఆరంగుల బాలు , లెజెండ్ శీను, దుర్గాప్రసాద్ మరియు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారు చౌకగా మద్యం.. కొండెక్కిన కూరగాయల ధరలు.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 10: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మద్యం ధర ముద్దు... కూరగాయల ధరలు వద్దు అన్న చందగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ లో వున్న కూరగాయల మార్కెట్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మరో భారం పడుతోంది వర్షాలు వరదలతో రాష్టాలలో దిగుబడి తగ్గడంతో ఏపీ లో టమోటా ఉల్లి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి గతవారంలో ఉల్లి 60ఉండగా 80కి చేరిందని టమోటా ధర గత వారంలో 50-60 ఉండగా ఇప్పుడు 80-90కి చేరింది ఇక రేపు ఎల్లుండి దసరా నాటికి 100 అన్న ఆశ్చర్య పొనక్కారాలేదాన్నారు. రోజు రోజుకు పెరిగి పోతున్న నిత్యావసర ధరలను అదుపు చేయడం లో కూటమి ప్రభుత్వం విఫలమై%శీ%ద్దన్నారునిత్యావసరధరలు పెరగడం వలన సామాన్య ప్రజలు ఏమి కొనాలో ఏమి తినాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారాన్నారు. ఉల్లి కొనబోతే ఊరిమి ఊరిమి చూస్తుంది బెండకాయ కొనబోతే బెదురు చూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇకానైనా కూటమి ప్రభుత్వం నిత్యావసర ధరలను అదుపు చేయకూండా మద్యం ధరలను మాత్రం కారుచౌకగా దసరా కానుకగా రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇస్తుందని వారు ఏద్దేవా చేశారు ఇకానైనా కూటమి ప్రభుత్వం నిత్యావసర ధరలను అదుపు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రతివారం 1.5 లక్షల పది దినాలు కల్పించండి

**-లేబర్ మొబిలైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 10: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతనదారుల మొబిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఏపీఓ, క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లేబర్ బడ్జెట్, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి జనార్దన్ రావు కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించి పెండింగ్ లో వున్న పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో వెలుగోడు, జూపాడు బంగ్లా, పగిడ్యాల, బనగానపల్లి, సంజామల, నంద్యాల, ఉయ్యాలవాడ, చాగలమర్రి, గడివేముల మండలాలలో లేబర్ మొబిలైజేషన్ అధ్వాన రీతిలో ఉందని వచ్చే వారానికి ప్రగతి కనపడకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. భారత ప్రభుత్వం 300 రూపాయల వేతనం ఇస్తుంటే కొలతల ప్రకారం సాంకేతిక సిబ్బందితో పనులు చేయించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో వారమంతా కలిపి 54 వేల పని దినాలే కల్పించారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతివారం 1.5 లక్షల పది దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కింద పెండింగ్ లో ఉన్న ప్లాంటేషన్ పనులు ఈ వారంలో పూర్తి చేయాలని ఏపీడిలను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల కల్పనపై ప్రణాళిక పక్కాగా ఉండాలని ఆ మేరకే వేతన దారులతో కొలతల ప్రకారం పనులు చేయించేందుకు ఏపీవోలు, సాంకేతిక సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న 1.5 ఎకరాల బ్లాక్ ప్లాంటేషన్ ను పూర్తి చేయాలన్నారు. 55 ఫారం పాండ్లకు గాను 47 పూర్తి చేశారని బనగానపల్లి, కొత్తపల్లి, మిడుతూరు, రుద్రవరం లో ఉన్న పెండింగ్ ఫారం ఫారం పాండ్ల నిర్మాణాలను ఈ వారం పూర్తి చేయాలన్నారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ పనులను కూడా వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 14 నుండి పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా మంజూరు చేసిన 1026 పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించి గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సీసీ రోడ్లు, బిటి రోడ్లు తదితర అభివృద్ధి పనులను అందరినీ సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం పండుగ వాతావరణంలో పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ధర బారాలపై గడ్డి తింటూ ప్రజా సంఘాల నిరసన




ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 10: నందికొట్కూర్, నిత్యవసర సరుకులు కాయ కూర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద గడ్డి తింటూ విన్నూ త రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు పి, పక్కిరి సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతూ.. దసరా దీపావళి పండుగల వేళలో ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై ధర బారాలు మోపుతూ ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం నూతన మద్యం షాపులపై దృష్టి పెట్టి క్వాటర్ మందు 99 రూపాయలకే ప్రజలకు అందుబాటులోకి తెస్తామంటున్నా కూటమి ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకులు,పామాయిల్ ధర 140, కేజీకందిపప్పు 200, టమోటా 100, ఉల్లిగడ్డ తదితర నిత్యవసర వస్తువులు కాయ కూరగాయలు పెంచడంతో దసరాకు, దీపావళి పండుగలకు వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన బంధువుల కు ఎలా వండి పెట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు స్పందించి ధరలు తగ్గించే బాధ్యత తీసుకోవాలన్నారు. చౌక డిపోల్లో పేదలకు అన్ని రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజలు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, ఆర్, జయరాన్ని, మధులత,ఎస్ ఉస్మాన్ భాష, డి బాబు, కార్పెంటర్ రషీద్, త్యాగరాజు, చాంద్ భాషా, అశోక్, సుబ్బయ్య, దాదా భాష, రమణ, మదిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండులో పనిచేస్తున్న స్లీపర్స్ సమస్యల పరిష్కరించండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 10: నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న స్లీపర్ స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండులో స్లీపర్స్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి ఆర్టీసీ బస్టాండ్ లో చాలీచాలని వేతనాలతో కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారు. వచ్చిన కాంట్రాక్టర్లు వారికి సరైన జీతాలు టైం కు ఇవ్వగా ఇబ్బంది పెడుతున్నారు.

ఇప్పుడు కొత్తగా మూడు నెలలప్పుడు కాంట్రాక్టు తీసుకొని ఆయన ఇంతవరకు బస్టాండ్కు రావడం లేదు కాంట్రాక్ట్ తీసుకున్న మొదటిరోజు ఒక్కరోజు వచ్చి పోయినాడు ఇక్కడ కార్మికులకు పొరకలు యూనిఫారాలు చెప్పులు బ్లౌజులు ఇవ్వడం లేదు,వారికి పిఎఫ్. ఈఎస్ఐ కట్టడం లేదు ఇలా అనేక సమస్యలు ఉండి కూడా నంద్యాల బస్టాండుకు రావడం లేదు. ఆర్టీసీ యాజమాన్యం లోకల్ వాళ్లకు కాంట్రాక్ట్ ఇస్తే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి ఎక్కడో ఏ జిల్లాలో ఉండి నంద్యాల డిపో కాంటాక్ట్ వేస్తే ఇలానే ఉంటాదని అన్నారు ఇప్పటికైనా కాంట్రాక్టు వచ్చి వారికి రావాల్సిన పిఎఫ్ గాని ఈఎస్ఐ గాని యూనిఫారాలు గాని గుర్తింపు కార్డులు గాని వారికి ఏది అవసరమో అది ఇచ్చి పోవాలని నెలనెలా సరిగా జీతాలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మరియమ్మ సుంకన్న ఆశీర్వాదమ్మ మద్దమ్మ జయమ్మ నరసమ్మ కుమారి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రుషితుల్యుడు..
# మన రతన్ టాటా

భారతదేశం నిజంగానే పుణ్యదేశం... ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం. ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం.



**ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 10:**

ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్ప నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

# ఆళ్లగడ్డ అభివృద్ధికి కృషి చేస్తాం

## -ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 10: ఆళ్లగడ్డలో గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. మున్సిపల్ సమావేశంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ హాజరుకావాలని మీ వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే కౌన్సిల్ సమావేశంలో తెలపాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల తీర్చాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ఆళ్లగడ్డ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో 100 కోట్లు శాంక్షన్ చేశాడు గాని ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని గడిచిన ఐదేళ్లు సంవత్సరాలు ఆళ్లగడ్డ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని వైసిపి ప్రభుత్వం చెప్పడమే తప్ప చేసేదేమీ లేదని భూమా అఖిలప్రియ విమర్శించారు. ఆళ్లగడ్డ ప్రజలకు ముఖ్యంగా కావలసింది వేసవికాలంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండడం వలన మన సీఎం నారా చంద్రబాబునాయుడు ని కన్లేరు రిజర్వాయర్ 0.6 ఉన్న టీఎంసీ ల నుండి 0.9 టీఎంసీ లకు పెంచాలని కోరిన వెంటనే స్పందించిన సీఎం నారా చంద్రబాబునాయుడు గారు సంబంధిత మంత్రులతో మాట్లాడి 40 కోట్ల రూపాయలతో ఈ వర్క్ ను ప్రారంభించబోతున్నారు.

ఆళ్లగడ్డ పురపాలక సంఘం కు సంబంధించి మున్సిపల్ సమావేశానికి కొత్తగా మున్సిపల్ హాల్ ఒకటి నిర్మిస్తానని ఇందులో మున్సిపల్ సమావేశాలే కాకుండా అంగన్వాడీ సమావేశాలు ఏమైనా ఉన్నా కూడా ఉపయోగపడుతుందని సంబంధిత మంత్రి నారాయణతో ఆల్రెడీ మాట్లాడడం జరిగిందని ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎంతైనా కృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

మున్సిపాలిటీకి సంబంధించి అన్నిచోట్ల స్ట్రీట్ లైట్లకు గతంలో కాంట్రాక్టర్ కి ఇచ్చి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా చూసుకునేవాళ్ళం కానీ గత ప్రభుత్వంలో ఈసాల్ కంపెనీకి 400 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టడం వలన ఇప్పుడు ఎక్కడ కూడా స్ట్రీట్ లైట్ వర్కులు జరగడం లేదు అని మంత్రి నారాయణ తో చెప్పగా స్పందించిన మంత్రి నారాయణ స్ట్రీట్ లైట్స్ కి సంబంధించి కచ్చితంగా గతంలో లాగే కాంట్రాక్ట్ ఇచ్చి స్ట్రీట్ లైట్లు ఇబ్బంది లేకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

ఆళ్లగడ్డ పట్టణంలో ప్రతి ఒక్క కౌన్సిలర్ కి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని మంత్రి నారాయణ తో చర్చించడం జరిగిందన్నారు. ఎందుకంటే మీ వార్డుల్లో ఎన్నో సమస్యలు మీ దృష్టికి వస్తుంటాయి కనుక ప్రజలందరికీ దగ్గరగా ఉండి సమస్యలను తీర్చాలి కాబట్టి ఈ పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది.

అలాగే ముఖ్యంగా కాలువలు రోడ్లు చాలాచోట్ల ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్కటి త్వరలోనే నెరవేరుస్తానని ఆళ్లగడ్డ ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఆళ్లగడ్డ ప్రజలందరూ ఏ సమస్య ఉన్నా కూడా నా దృష్టికి తీసుకొని రావాలని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. నిరుపేదలకు ఇచ్చిన టిట్కో గృహాల్లో ఎవరెవరో ఉన్నారని కచ్చితంగా ఎవరికైతే ఇల్లు లేక స్థలం లేక ఇబ్బంది పడుతున్న వారికి మాత్రమే టిట్కో గృహాలు ఉండాలని గతంలో టిట్కో గృహాలకు అప్లై చేసిన వారికి కొంతమందికి రాలేదని ఎవరైతే రాని వాళ్ళు ఉన్నారో వారి డిపాజిట్ చేసిన అమౌంట్ వాళ్ళకి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు.

సమావేశంలో భాగంగా గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తానని చెప్పి మోసం చేశారని కానీ, కచ్చితంగా మేము ఆళ్లగడ్డ పట్టణంలో నెక్స్ట్ మున్సిపల్ సమావేశంలోపు అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం మంజూరు చేసి పట్టాలు ఇస్తాము అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు.

## ఆధునిక భారత పారిశ్రామిక పితామహుడు
## రాష్ట్రపతి, ప్రధాని నివాళి..



భారత ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతితో దేశవ్యాప్తంగా అనేక మంది సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా దేశంలోని పలువురు పారిశ్రామిక ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేశారు. పద్మవిభూషణ్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా మరణంతో భారతదేశ కార్పొరేట్ అభివృద్ధికి దేశ నిర్మాణం, శ్రేష్ఠతను మిళితం చేసిన ఐకాన్‌ను కోల్పోయిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

## దయగల అసాధారణ వ్యక్తి
## ప్రధాని నరేంద్రమోదీ



రతన్ టాటా దూరదృష్టి గల వ్యాపార నాయకుడని, దయగల అసాధారణ వ్యక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార సంస్థల్లో ఒకదానికి స్థిరమైన నాయకత్వా న్ని అందించారని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, జంతు సంరక్షణ వంటి అనేక అంశాలకు మద్దతు ఇవ్వడంలో ముందున్నారని తెలిపారు.

## ఆయన విజన్..
## ముందు తరాలకు మార్గదర్శకం
## రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత




రతన్ టాటా మృతిపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా విజన్ ఉన్న వ్యక్తి అని రాహుల్ అన్నారు. ఆయన వ్యాపారం, దాతృత్వం రెండింటిలోనూ చెరగని ముద్ర వేశారన్నారు. ఆ నేపథ్యంలో ఆయన కుటుంబానికి, టాటా గ్రూప్‌కు సానుభూతి తెలియజేశారు.

## దేశానికి తీరని లోటు : సీఎం రేవంత్ రెడ్డి



ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మరణంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు.

## జాతి నిర్మాణంలో
## రతన్ టాటా సేవలు అపూర్వం
## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



రతన్ టాటా మరణంతో సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొందరు మాత్రమే తమ అడుగుజాడలు వెళుతూ వెళుతూ ఈ భూమిపై వదిలి వెళతారని, తమ దూరదృష్టి, సమగ్రతలతో రతన్ టాటా అదే చేశారని అన్నారు. మనం కేవలం ఒక గొప్ప వ్యాపారవేత్తనే కాదు.. గొప్ప మానవతావాదిని కోల్పోయామని, కేవలం పారిశ్రామిక వారసత్వంలోనే కాకుండా ఆయన అందరి హృదయాలను స్పృశించి వెళ్ళారన్నారు.

## ప్రతీ తరానికి ఆదర్శప్రాయుడు
## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు అని జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. దాతృత్వంతో పాటు దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టారు.